ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 10.09.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారీ వర్షాలు , వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన అంతర్ మంత్రిత్వ శాఖల బృందం ఈ రోజు రాష్ట్రంలో పర్యటిస్తోంది.
2. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఈ ఏడాదిలో మరో 35 వేల పైగా ఉద్యోగాలను భర్తీ చేసి , నియామక పత్రాలను అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.
3. సెమీకాన్ ఇండియా 2024 సదస్సును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు ఉత్తరప్రదేశ్ గ్రేటర్ నోయిడాలో ప్రారంభించారు.
4. ఈరోజు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నారు.

**<u>కేంద్ర బృందం:</u>**

రాష్ట్రంలో భారీ వర్షాలు , వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం ఈ రోజు రాష్ట్రంలో పర్యటిస్తోంది. ఆరుగురు సభ్యులతో కూడిన ఈ అంతర్ మంత్రిత్వ శాఖల బృందం, కేంద్ర హోమ్ శాఖ సంయుక్త కార్యదర్శి కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్ నేతృత్వంలో నష్టం అంచనాలను వేస్తుంది. హైదరాబాద్ లో ఈ ఉదయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమావేశం అయిన కేంద్ర బృందానికి వరద నష్టాలపై అధికారులు వివరాలను అందించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ను చూసిన కేంద్ర బృందం సచివాలయంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను సందర్శించింది. కాగా ఈ బృందం రెండు జట్లుగా విడిపోయి భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలం అయిన ఖమ్మం , సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో క్షేత్రస్థాయిలో నష్టాలను పరిశీలించనుంది. కేంద్ర బృందంలో వ్యవసాయం , రహదారులు,

భవనాలు, గ్రామీణాభివృద్ధి, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులతో పాటూ, జాతీయ రిమోట్ సెన్సింగ్ కేంద్రం శాస్త్రవేత్త కూడా ఉన్నారు. ఇటీవల వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 5 వేల కోట్ల రూపాయిల మేర ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లటంతో పాటూ దాదాపు 30 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

MSL

ఛాయాచిత్ర ప్రదర్శన

అంతక ముందు , రాష్ట్రంలో భారీ వర్షాలు వరదల వల్ల జరిగిన నష్టం పై రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను కేంద్ర బృందం తిలకించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు వరదల వాళ్ళ జరిగిన నష్టాన్ని కేంద్ర బృండా ని కి వివరించారు. వర్షాలు వరదలు ద్వారా వివిధ శాఖలకు ఏర్పడ్డ నష్టాన్ని కూడా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు.

SDP

**పోలీసు అకాడమీ:**

రాష్ట్రంలోని వివిధ శాఖలు, రంగాల్లో మరో 35 వేల పైగా ఉద్యోగాలను ఈ ఏడాది ముగిసేలోగా భర్తీ చేసి, నియామక పత్రాలను అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ లోని రాజ బహదూర్ వెంకట రాంరెడ్డి తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న సబ్ ఇన్స్పెక్టర్లు , రిజర్వుడు పోలీసులు, ASIల పాసింగ్ అవుట్ పరేడ్ ను ముఖ్యమంత్రి ఈ ఉదయం సమీక్షించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న పోలీసు అధికారులనుద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన 90 రోజుల్లోనే 30 వేల మంది

యువతకు నియామక పత్రాలను అందించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణం చేసి భవిష్యత్ తరాలకు బంగారు బాటలేసే బాధ్యత అందరిపై ఉందని చెప్పారు.  చెరువులను, నాలాలను,  ఆక్రమించుకుని నిర్మాణాలను చేపట్టిన వారు ఎవరైనా సరే స్వచ్ఛందగా వైదొలగాలనీ, లేని పక్షంలో ప్రభుత్వం వాటిని హైడ్రా కింద కూల్చివేస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సైనిక స్కూల్ తరహాలో 50 ఎకరాల్లో పోలీసు రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. దాదాపు 540 మంది SIలు, ASI లు ఈ రోజు శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరారు.

MSL

SEMICON ROUND TABLE:

సెమీకాన్ ఇండియా 2024 సదస్సును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు ఉత్తర ప్రదేశ్ గ్రేటర్ నోయిడాలో ప్రారంభించారు. ఈ సదస్సు సెమీ కండక్టర్ల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు అనే ఇతివృత్తంతో మూడు రోజుల పాటు జరుగుతుంది. సెమీ కండక్టర్ల ఉత్పత్తికి భారత్ భౌగోళిక కేంద్రంగా మలిచేందుకు అవసరమైన వ్యూహం విధానాల గురించి ప్రత్యేకంగా ఈ సదస్సులో చర్చిస్తారు. అంతర్జాతీయంగా సెమీ కండక్టర్ తయారీ సంస్థలకు చెందిన అగ్రనాయకత్వం ఈ కార్యక్రమంలో 200 మంది పైగా ఎగ్జిబిటర్లు 150 మంది వక్తలు పాల్గొంటున్నారు. అంతకుముందు. వైవిధ్యంతో కూడుకున్న సెమీ కండక్టర్ సరఫరా వ్యవస్థలో విశ్వసనీయమైన భాగస్వామిగా ఆవిర్భవించే సామర్థ్యం భారత్ కు ఉందని ఆయన చెప్పారు. డిజిటల్ శకానికి సెమీ కండక్టర్  ప్రాతిపదిక అని సెమీకండక్టర్ పరిశ్రమ కనీస అవసరాలు కూడా తీర్చేందుకు మౌలికమైన వ్యవస్థ అయ్యే రోజు ఎంతో దూరం లేదని ప్రధానమంత్రి అన్నారు.

NSD

<u>**రహదారి విస్తరణ నోటిఫికేషన్**</u>

దక్షిణ కాశీగా పేరొందిన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోనిశ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయం ముందు ప్రధాన రహదారి విస్తరణ కోసం భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని ఆర్డీవో రాజేశ్వర్ తెలిపారు. రహదారి విస్తరణతో ఆలయం ముందు నుంచి మూలవాగు వంతెన వరకు 80 అడుగుల మేర విస్తరించనున్నారు. దీనివల్ల దాదాపు 243 ఇళ్లకు నష్టం ఏర్పడుతుందని , బాధితులకు పరిహారం కింద దాదాపు రూ. 47 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. రెండు నెలల్లో రహదారి విస్తరణ సర్వే చేసి నివేదికను ప్రభుత్వానికి పంపనున్నామని ఆర్డీవో తెలిపారు.

రాజన్న సిరిసిల్ల పీటీసీ

**TG CM –AP DEPUTY CM**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాన్ కలిశారు. వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి రూపాయల చెక్కు అందజేశారు. తెలంగాణలో భారీ వర్షాలు , వరదలతో నష్టం వాటిల్లిన నేపథ్యంలో అండగా ఉండేందుకు విరాళం ఇచ్చినట్లు పవన్ కళ్యాన్ తెలిపారు.
HYD-PTC

**ఉపాధి శిక్షణ**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హన్మకొండ జిల్లాలోని హసన్పర్తి వద్ద గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను ఏర్పాటు చేసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ అందిస్తూ వారు స్వయం ఉపాధి పొందే విధంగా కృషి చేస్తోంది. దీనిలో భాగంగా ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి మహిళలు యువకులు ఈ శిక్షణ శిబిరానికి వచ్చి 30 రోజులపాటు శిక్షణ తీసుకొని స్వయం ఉపాధి పొందుతున్నారు. 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు వారు ఈ శిక్షణకు అర్హులు. ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండల కేంద్రంలో ఏజెన్సీ ప్రాంత మహిళల కోసం ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ శిబిరంలో 30 రోజులపాటు కొనసాగుతుంది.

పిటిసి, హన్మకొండ

**అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం**

ఈరోజు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నారు. సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడవుల పరిరక్షణలో ప్రాణత్యాగం చేసిన అటవీ సిబ్బందికి నివాళులు అర్పించారు. అడవులను వన్యప్రాణులను కాపాడే క్రమంలో అటవీ వీరుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. వారి అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమని తన సందేశంలోముఖ్యమంత్రి పేర్కొన్నారు.

DESK

**అటవీ అమరవీరులు ఆసిఫాబాద్**

అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఆసిఫాబాద్ జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ అన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా ఈ రోజు జిల్లా కార్యాలయ ఆవరణలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన ఐఎఫ్ఎస్ అధికారి శ్రీనివాస్ స్మరణార్థం ప్రతి సంవత్సరం అమరవీరుల సంస్మరణ దినాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో షేక్ హైదర్ , గౌస్ మొహియుద్దీన్ , కొండాల్ రావ్, శ్రీహరి అనే అటవీ అధికారులు విధి నిర్వహణలో మృతి చెందారని తెలిపారు. అడవుల సంరక్షణ తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల అందరికీ ఆదర్శమని అన్నారు. సిబ్బంది వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగి అటవీ సంరక్షణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రేంజ్అధికారి గోవింద్ సింగ్ సర్దార్ తో పాటు అటవి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

PTC Asifabad

**ఇమ్మ్యునైజేషన్**

కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 0-10 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెంపోందించేందుకు టీకాలను ఉచితంగా వేస్తున్నామని జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ సాయిరాం ఆకాశవాణి తో చెప్పారు.

సౌండ్ బైట్ ...

PTC, Wanaparhy

**పోషణ మాసం**

ఏడవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలలో భాగంగా ఈనెల 30 వరకు నిర్దిష్టమైన ప్రణాళికతో గ్రామాల నుంచి జిల్లా స్థాయి వరకు ప్రత్యేకంగా 'పోషణ భి పడాయి భి ' కార్యక్రమం ద్వారా పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యతో పాటు , పౌష్టికాహారం అందజేస్తామని జిల్లా సంక్షేమ అధికారి డా. బి. సురేష్ ఆకాశవాణికి తెలిపారు.

సౌండ్ బైట్

PTC Jagityal

**గోదావరి భద్రాచలం**

ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి ఉదృతంగా ప్రవహిస్తోంది. మధ్యాహ్నానికి నీటిమట్టం 50.1 అడుగులకు చేరుకుంది. అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. ములుగు జిల్లాలో రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో తెలంగాణ, చత్తీస్గడ్ జిల్లాల మధ్య రాకపోకలు స్తంభించాయి.

PTC, Bhadradri Kothagudem

**<u>మధ్యమానేరు</u>**

మధ్య మానేరు ప్రాజెక్టులోకి ఎస్సారెస్పీ నుంచి 11 వేల 600 , మూలవాగు, మానేరు వాగు ద్వారా 500 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని అధికారులు తెలిపారు.

పీటీసీ రాజన్న సిరిసిల్ల